అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 07 ఏప్రిల్ 2023 పేజీలు : 04

# పేదలందరికీ మెరుగైన వైద్యం అందించడమే.. జగనన్న ప్రభుత్వ లక్ష్యం

- ఇక నుంచి ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్యం



ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం కార్యక్రమంను ప్రారంభిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్



**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

పేదలందరికీ మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే ఇంటి వద్దకే ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారని మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. గురువారం ఆమె చాపిరిలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్యం కోసం పేదలు ఇబ్బంది పడకుండా వారి ఇంటి వద్దేమెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో గత టిడిపి ప్రభుత్వంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే మీ ఇంటి వద్దకే ఉచిత వైద్యం అందించేలా దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పేదలు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని వైద్య సేవలు ఇంటి ముందే అందించేలా ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేశారు. అంత కు ముందు సీఎం జగన్ ఆదేశాల మేరకు నేడు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండల పరిధి లోని చాపిరి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జడ్జి చైర్మన్ బోయ గిరిజమ్మ, ప్రజా ప్రతినిధులు అధికారుల తో కలిసి ప్రారంభించారు.

కుంభకోణాల్లో ఇరుక్కున్న లోకేష్‌కు

# జగన్‌ను విమర్శించే అర్హతెక్కడిది..?!



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**-యువగళం పాదయాత్రలో మోసపు మాటలతో జగన్‌ను అడ్డుకోలేరు**
**-సంక్షేమం, విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత**
**-అసెంబ్లీ, బయట కూడా టీడీపీ ప్రతిపక్ష పాత్ర పోషించడంలేదు**
**-విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**ఉరవకొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

మూడు పదుల వయసులో అడ్డదారిలో మంత్రైన నారాలోకేష్ డాటా చోరీ స్కామ్‌లో ప్రముఖపాత్ర వహించినట్లు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో తన తండ్రితోపాటు మొత్తం కుటుంబ స్కామ్ చేసినట్లు అనేక ఆరోపణలు ఉండగా రాష్ట్రంలో అవినీతి రహిత పారదర్శక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను స్కామ్ మోహన్ అని పిలవడం విడ్డూరంగా ఉందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. పట్టణంలోని స్థానిక తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు పాలనలో రూపాయిలో 30 పైసలు కూడా ప్రజలకు అందని పరిస్థితుల నుండి నేడు జగన్ పాలనలో ప్రతి పైసాకు పైసా మధ్యదళారీలు, ఎవరి ప్రమేయం లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతోందని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాయం చేయకుండా మోసం చేసిన వారికి అండగా నిలచి టీడీపీ పార్టీలోని అగ్రనాయకులు కొందరు ఆస్తులు కొట్టేయాలని చూడటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అమరావతి భూముల్లో ఉరవకొండ ఎమ్మెల్యే కేశవ్ సహా నాడు టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ముందుగా భూములు కొని లక్షల కోట్ల కొళ్లగొట్టి ఇప్పుడు జగన్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. దళితులు, పేదలను భయపెట్టి రాజధాని పేరుతో భూములు స్వాధీనం చేసుకున్నవారు నేడు దళితులపై ప్రేమ ఒలకబోయడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలకు రిజర్వేషన్ స్థానాల్లోనే కాకుండా బలమైన ఓసీ కోటాలో సైతం ప్రాధాన్యత కల్పించిన జగన్ బీసీలకు అన్యాయం చేశారని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. హంద్రీనీవా పూర్తీ చేసింది, జీడిపల్లి జలాశయం నిర్మించింది, 90శాతం పనులు పూర్తీ చేసింది దివంగత సీయం వైఎస్ రాజశేఖర్‌రెడ్డని టీడీపీ హయాంలో వాటికి ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలన్నారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎన్నికల్లో ఇచ్చిన 98శాతం హామీలను నెరవేర్చిందని అన్నారు. ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలో 2,500 కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వచ్చాయన్నారు. లోకేష్ రోడ్ల వెంబడి పాదయాత్ర చేయడం కంటే ఒక్కసారి గ్రామాలకు వెళ్లి అక్కడ జరిగిన సచివాలయాలు, మనబడి నాడు-నేడు పాఠశాలల ఆధునీకీకరణ, ఆసుపత్రులు, రైతు భరోసా కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. ఉరవకొండలో ఇంటి పట్టాలపై 14 సర్వే నంబర్లువేసి మోసం చేసిన కేశవ్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. సామూహిక బిందు సేద్యాన్ని టీడీపీ ప్రభుత్వం ఎందుకు పూర్తీ చేయలేదని కమీషన్లు దండుకోవాలన్న తపనతప్ప మరొక ఆలోచన లేదు కాబట్టే అది నిలిచిపోయిందన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ ముందు బాధితులకు టీడీపీ హయాంలో పరిహారమిచ్చి పునరావాసం ఎందుకు కల్పించలేదో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. నారా లోకేష్ భూ కబ్జాల్లో ఆరితేరిన వారిని పక్కన బెట్టుకొని ప్రణయ్‌రెడ్డిపై కబ్జాలు, భూ దందాల ఆరోపణలు చేయడం

మిగతా 3లో...

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం





శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తోపాటు నడుస్తున్న బండారు శ్రావణిశ్రీ, ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, ఎంఎస్‌రాజు తదితరులు

**- పాదయాత్రలో ఎక్కడికెళ్లినా మేము చేసిన అభివృద్ధే కనిపిస్తోంది**
**- జగన్ నాలుగేళ్ల పాలనలో గాలిమాటలే..!**
**- బిసి సంక్షేమానికి ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధం**
**- బిసి సంక్షేమ శాఖమంత్రికి ఇదే నా సవాల్..**
**- టిడిపి యువనేత నారా లోకేష్**





కూడేరు మండలంలో బిసి ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడుతున్న నారా లోకేష్. చిత్రంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తదితరులు

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రాష్ట్ర ప్రగతి కోసమే. మేము టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధే.. మాకు పాదయాత్రలో ఎక్కడ చూసినా స్వాగతం ఇస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర సాగుతుంటే.. మేము తీసుకొచ్చిన కంపెనీలు, అవికల్పించిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎదురై ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వెల్లడించారు. బిసిల సంక్షేమం టీడీపీ హయాంలో జరిగిందా.. వైసీపీ హయాంలో జరిగిందా.. అన్న విషయంలో చర్చకు సిద్ధం. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రికి ఇదే నా సవాల్ అని నారా లోకేష్ వెల్లడించారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో గాలి మాటలు తప్పించి అభివృద్ధి ఏమీ లేదని, గాలిమరల విద్యుత్‌ప్రాజెక్టులు ఒక్కటైనా తెచ్చారా..మిస్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అంటూ ఆయన ఆరోపించారు. యువగళం జైత్రయాత్ర పేరుతో నారా లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర గురువారం 62వ రోజు పూర్తి అయింది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలంలో పాదయాత్ర పూర్తి అయి గార్లదిన్నె మండలంలోకి చేరుకుంది. నారా లోకేష్ మండుటెండను సైతం లెక్క చేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారు. దారి పొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కూడేరులోని సంగమేశ్వర జోడు లింగాల స్వామి ఆలయాన్ని నారా లోకేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గ మధ్యలో అరవకూరు గ్రామస్తులతో మాట్లాడారు. భోజన విరామం తరువాత కమ్మూరు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. గురువారం సాయంత్రం గార్లదిన్నె మండలంలోని కోటంక వద్ద శింగనమల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కూడేరు మండలంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేయగా, గార్లదిన్నె మండలంలో టీడీపీ టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మరో నేత బండారు శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రోజు గార్లదిన్నెలో నిర్వహించే

మిగతా 2లో...













































04ATP06_04ATP06.qxd 06-04-2023 PM 11:32 Page 1



# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

## - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం చేద్దాం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై కార్పొరేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హ్యాజరై పార్టీ నేతలను ఉద్దేశించి మాటా ్లడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 90 శాతం పైగా హామీలను అమలు పరిచామన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా మా ప్రభుత్వం సంక్షేమం తోపాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పింఛన్ల కోసం గతంలో రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సచివాలయ వార్డు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా 1వ తేది తెల్లవారు జామునే గడప వద్దకే పింఛన్లు అందుతున్నాయన్నారు. అదే విధంగా నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆటోలు కూడా వెళ్లని చిన్న సందుల్లో కూడా సిమెంట్ రోడ్లు వేయించామన్నారు. నగరం మీదుగా ఫోర్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేశామని వివరించారు. మన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని సమర్ధవంతంగా తిప్పికొడదామన్నారు. మా నమ్మకం



మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

నువ్వే జగన్‌కార్యక్రమంలోభాగంగా డోర్‌టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, పార్టీ అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరాజు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మహిళా నగరాధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి కలిగిన సీఎం.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

## - మంచి చేస్తున్న వ్యక్తి గురించి మాట్లాడుకోకపోతే మంచికి విలువ ఉండదు

## - చిన్మయ్‌నగర్‌లో విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనిరాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకంలో భాగంగా గురువారం రాప్తాడు మండల పరిధిలోని నిర్మయ్ నగర్‌లో విలేజ్ క్లీనిక్‌ను ఎమ్మెలే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫ్యామిలీ డాక్టర్ అనే కొత్త కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభించం అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉన్న ఊరిలోనే ఉచిత వైద్యం అందించేలా ముఖ్య మంత్రి చర్యలు తీసుకున్నారు అని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత పూర్తి స్థాయిలో వైద్యంపై దృష్టి పె ట్టిన ప్రభుత్వం ఇదే. 99 శాతం రోగులను ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీలోకి తీసుకొచ్చారన్నారు. ప్రజలను కాపాడుకు నేందుకు ముఖ్యమంత్రి నిరంతరం కష్టపడుతున్నారు అని తెలిపారు. కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో 25 వేల మంది వైద్య సిబ్బందిని ప్రభు త్వం నియమించింది. అందరూ కష్టపడి రేయింబవళ్లు పని చేసి ఓ విపత్తును దాటవేశాం. ఇంత మంచి చేస్తున్న వ్యక్తి గురించి మాట్లాడుకోకపోతే మంచికి విలువ ఉండదు. ప్రజలందరూ గుర్తించాలని అని అన్నారు.



విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



కార్యక్రమానికి హాజరైన వైద్య సిబ్బంది

**ఆమె మంత్రిగా ఉండగా 1200 ఇళ్లు ఇచ్చారు.. :** గత ప్రభుత్వంలో పరిటాల సునీత మంత్రిగా ఉండగా రాప్తాడు నియో జకవర్గ వ్యాప్తంగా 1200 ఇళ్లు ఇచ్చారు. గత ంలో ఆమె తాగునీరు, సాగు నీరు గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు ఏకంగా 26వేల ఇళ్లను తీసుకొచ్చాం. ఎలా తెచ్చామంటే అడగగానే నో అని చెప్పని సీఎం ఉన్నందునే సాధ్యమైంది. చరి త్రలో ఏ ముఖ్యమంత్రి చేయని మేలును మన ముఖ్య మంత్రి చేస్తున్నారు. అని తెలిపారు. ఈ కార్యక్ర మం లో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయ కులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఉన్నతాధికారు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రతి ఇంటా ఆరోగ్యం

## - ఫ్యామిలీ డాక్టర్ విధాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పెనుకొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రతి ఇంట ఆరోగ్యంతో ఆనందంగా ఉంటారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంటగిరి పాళ్యంలో ఫ్యామిలీ డాక్టర్ విధాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రపంచ ఆరోగ్య చరిత్రలోనే ఓ అరుదైన అధ్యాయం.. వైద్యం కోసం డాక్ట ర్లచుట్టూ తిరిగి పడిగాపులు పడుతూ, సమయం, డబ్బు వృథా చేసుకునే దుస్థితికి చరమగీతం పాడుతూ మన ఊరిలోనే మన ఇంటి వద్దే ఉచిత వైద్యం అందించే ఫ్యామిలీ డాక్టర్ విధానానికి జగనన్న ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఫ్యా మిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా 69 లక్షల మందికి వైద్య సేవలు అందుతు న్నాయన్నారు.



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

బాధ్యతగల ముఖ్యమంత్రి ప్రజారోగ్యం పట్ల కనబరచిన బాధ్యతే ఇందుకు కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివశంకరప్ప, తహ శీల్దార్ స్వర్ణలత, డాక్టర్ జగదీష్, నాయకులు రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

## - వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, మార్చి 6, ప్రభాతవార్త : మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అకుంటిత దీక్షతో పనిచేస్తున్నారని అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కే ంద్రంలోని జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఓడీచెరువు, అమడగూరు, నల్లమాడ మండలాల మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి మహిళలు మంగళ హారతులు పట్టి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి అడుగడుగునా పూలు చల్లుతూ బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల బండిలా దూసుకుపోతుందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఏప్రభుత ్వం చేయని అభివృద్ధి పనులను కేవలం నాలుగేళ్లలో తాను చేసి చూపించాన న్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందించడే జగనన్న లక్ష్యంగా పోతున్నారన్నారు. ప్రతి ఒక్క అక్క చెల్లెమ్మకు డ్వాక్రా రుణమాఫీ చేస్తామన్న ఇచ్చిన మాటకు కట్టుబడి మూడో విడత డబ్బులను ఖాతాల్లో జమచేసి మీ జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి జగన్ అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్‌ను ఆశీర్వ దించాలని విన్నవించారు. అన ంతరం ఓడీచెరువు, అమ డగూ రు, నల్లమాడ మండలాలకు చెందిన 17,243 మంది లబ్ధిదారులకు రూ 12.55 కోట్ల లబ్ధిని వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కును అందచేశారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా సూపర్‌వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్య కర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికా హార స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీ లించారు. ఈ కార్యక్రమ ంలో ఎంపిడిఓ పోలప్ప, తహ శీల్దార్ శ్రీధర్, ఎంపిపి పర్వీన్ భాను, జడ్పీటసి దామోదర్‌రెడ్డి, ఏసి రామ్మో హన్, ఏపిఎం రమణప్ప, కన్వీనర్లు కోళ్ల క్రిష్ణారెడ్డి, మద్దె రాజునాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివా సరెడ్డి, సర్పంచ్‌లు గోవిందు, జగన్‌మో హన్‌చౌదరి, రంగా రెడ్డి, రామచం ద్రారెడ్డి, బాబా ఫక్రుద్దీన్, కోఆప్షన్ పొగాకు నిసార్, వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, దుర్గాప్ర సాద్, భారతి సిమె ంట్ రఫి, మల్లూరి క్రిష్ణారెడ్డి, జౌళి బాబా, మహేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌నాయుడు తదిత రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే ఫ్యామిలీ డాక్టర్ - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకం గా చేపట్టిన గ్రామస్థాయి ఫ్యామిలీ డాక్టర్ విధానం ఎంతో అద్భుతమని ఈ కార్య క్రమం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టే ఏ కార్యక్రమైనా పేదవారికి ముడిపడి వుంటుందని ఈ కార్య క్రమం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే 104 వాహనాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం

( మొదటి పేజీ తరువాయి ) భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో నారా లోకేష్ మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో డ్రిప్ సౌకర్యం పెద్ద ఎత్తున ఇవ్వడం వల్లే ఎక్కడ చూసినా పచ్చని పొలాలు కనిపిస్తున్నాయన్నారు. డ్రిప్ పరికరాలకు ఎక్కువ సబ్సిడితోనే రైతులకు టీడీపీ అందించిందన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ ముందు చూపుతో తీసుకున్న నిర్ణయం అన్నారు. టీడీపీ గెలిచిన వెంటనే వన్‌టైమ్ సెటిల్ మెంట్ చేసి ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గం వారీగా బిసిలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. వైసీపీ హయాంలో నిధులు లేని కార్పోరేషన్లు పెట్టారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి ఉప కులాలకు కూడా నిధులిస్తామన్నారు.

టీడీపీ హయాంలో అనేక బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలను ఆదుకున్నామని వైసీపీ హయాంలో బిసిలకు ఏమి జరగలేదన్నారు. టీడీపీ వల్లనే బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, వైఎస్ జగన్ సీఎం అయ్యాక 10 శాతం తగ్గించి 16,500 పదవులను బిసిలకు దూరం చేసి రాజకీయంగా దెబ్బకొట్టారన్నారు. బిసి సంక్షేమ శాఖ మంత్రికి మళ్లీ ఛాలెంజ్ చేస్తున్న ఎవరి హయాంలో బిసిలకు న్యాయం జరిగిందన్నది చర్చకు నేను సిద్ధం అన్నారు. బిసిలపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నది వైసీపీ ప్రభుత్వమే అన్నారు. 26వేల మంది బిసిలపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టారని ఆయన ధ్వజమెత్తారు. ఈ పాదయాత్రలో అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్య క్షులు కాలవ శ్రీనివాసులు, పార్టీ పరిశీలకులు బిటి నాయుడు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, రాష్ట్ర గాండ్ల కార్పోరేషన్ మాజీ అధ్యక్షురాలు గాండ్ల విశాలాక్షి, నరసనాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, బుక్కరా యసముద్రం మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాలి మరలను చూపుతూ ఇది టీడీపీ హయాంలో వచ్చిందని సెల్ఫీ తీసుకుంటున్న దృశ్యం

# మహిళల అభ్యున్నతికి శ్రమించేది జగన్ ఒక్కడే..

## - వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ

పెనుకొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంక్షేమ పథకాల లబ్దిలో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారి అభ్యున్నతికి శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గురువారం వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా పెనుకొండ రూరల్ మండలానికి సంబం ధించి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నిధుల చెక్కును ఎమ్మె ల్యే, ఎమ్మెల్సీలు పంపిణీ చేశారు. మండలంలోని 902 మహిళా పొదుపు సంఘాలలోని 11224 మంది లబ్దిదారులకు రూ. 6.28 కోట్ల మెగా చెక్కును మహిళలకు అందించారు.







మాట్లాడుతున్న ఎమ్మెల్యే - మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మంగమ్మ - మహిళలకు మెగా చెక్కులు అందజేస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన హామీల్లో వైఎస్ఆర్ ఆసరా నిధులను క్రమం తప్పకుండా ఏటా ఇస్తూ వస్తున్నారని అన్నారు. సమాజ అభివృ ద్ధిలో కీలకపాత్ర పోషించే మహిళల అభ్యున్నతికి శ్రమిస్తూ కుటుం బాలను అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తు న్నారన్నారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అక్కా చెల్లె మ్మల బాగు కోసం, పిల్లల చదువు నిమిత్తం జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతిదీవెన వంటి పథకాల ద్వా రా నిధులను నేరుగా తల్లుల ఖాతాలకే జమ చేయడంతోపాటు నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చేసి విద్యార్థుల భవిష్య త్తుకు బంగారు బాటలు వేస్తున్నారని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో వెల్నెస్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి 14 రకాల టెస్టులు, 67 రకాల మం దులు అందు బాటులో ఉంచి, ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంతో వైద్యులే మిమ్మల్ని వెతు క్కుంటూ వచ్చి వైద్యం అందించేలా ముఖ్యమంత్రి చేశారని అన్నారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ.. పిల్లల చదువుపై పెద్ద మొ త్తంలో ఖర్చు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మీ పిల్లల చదువు, భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యహరించాలని మహిళలకు సూచించారు. మరోసారి జగ నన్న ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి మహిళ నమ్మవద్దంటూ పలికారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకు రావాలని, సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, నాగరాజు, రామ్మో హన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాం సుందర్‌నాయక్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరు లోపు రోడ్ కమ్ చెక్ డ్యాం పనులు పూర్తీ చేయండి

## - ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలోని అప్పరాశ్చెరువు సమీపంలోని సంఘమేశ్వర క్షేతం వద్ద చిత్రావతి నదిపై చేపట్టిన రోడ్ కం చెక్ డ్యాం పనులను ఈ నెలాఖరు లోపు పూర్తీ చేయాలని ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచించారు. గురువారం ఆయన రూ. 1.25కోట్లతో నిర్మిస్తున్న రోడ్‌కం చెక్‌డ్యాం పనులను పరిశీలించారు. ఈ చెక్ డ్యాం ఆర్డీటి సహకారంతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్బంగా ఆయన ఆర్డీటి ఎకాలజి అసిస్టెంటు టెక్నికల్ డైరెక్టర్ మురళినాథ్, ఎస్‌ఎంఎస్‌లు బాషా, గౌస్‌లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది పనులు ప్రారంభించినప్పటికి వర్షాలు కురవడం వలన పనులు ఆలస్యం అయినట్లు వారు ఎంఎల్‌ఏకు వివరించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ నెలాఖరుకు పనులు పూర్తీ చేయాలని ఆయన సూచించారు. ఈ రోడ్‌కం చెక్‌డ్యాం పనులు పూర్తయితే ఏడు, ఎనిమిది గ్రామాలకు రాకపోకలకు ఇబ్బంది వుండదని, రైతులకు భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. చెన్నరా యపట్నం గ్రామానికి చెందిన భూములు సమారు 200ఎకరాలు అటువైపు వుండడంతో రోడ్డు లేక భీడుభూ ము లుగా వున్నాయని, ఈ చెక్‌డ్యాం పూర్తయితే అవి సాగు లోకి వచ్చే అవకాశం వుందన్నారు. అంతేకాక ఈ చెక్‌డ్యాంతో ఉప్పర్లపల్లి చెరువుకు నీరు నింపే వీలవుతుందని, తద్వారా 400ఎకరాలకు సాగునీరు అందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బయపరెడ్డి, వైకాపా నాయకులు సంద్రా రామక్రిష్ణ, లింగమయ్య, రామచంద్ర, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



చిత్రావతి నదిపై రోడ్‌కం చెక్‌డ్యాం పనులను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి



ఆర్డీటి ఎకాలజి సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి

# సీయం జగన్ ద్వారానే మహిళలకు పెద్ద పీట - ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే మహిళలు అన్ని రంగాల్లో అభవృద్ధి చెందారని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని ఎమె ్మల్యే ప్రారంభి ంచారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ చైర్మన్ డాక్టర్ నళిని, ఏసి ప్రసాద్, ఎంపిడిఓ మునిస్వామి, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపిపి లు కృష్ణమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్లు వీరకేతరాయ, గగనలు పాల్గొన్నారు. అమరాపురం మండలానికి 895 సంఘాలకు గాను 9490 మంది సభ్యులు రూ. 7 కోట్ల 43 లక్షల రూపా యలు ఆసరా పథకం కింద రుణ మాఫీ ప్రభుత్వం అందించినట్లు ఆయన తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో భాగంగా నవరత్నాల పథకం ద్వారా మహిళకు అమ్మఒడి, ఆసరా చేయూత వంటి పథకాలతోపాటు వివిధ సంక్షే మ పథకాలు అందిస్తున్న ట్లు ఆయన తెలిపారు. ఈసందర్బంగా ఆసుపత్రి వద్ద కూడా హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్ర మం నందు డాక్టర్ ముంజు వాణి, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు ప్రసాద్, చిక్కన్న త్రిలోక్‌నాథ్, ప్రాథమి క సహాకార సంఘం అధ్యక్షు లు చిక్కన్న, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# అంగరంగ వైభవంగా చెన్నకేశవస్వామి రథోత్సవం

## - రథాన్ని ప్రారంభించిన ధర్మవరం ఎమ్మెల్యే

తాడిమర్రి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

తాడిమర్రిలోని శ్రీ లక్ష్మి తారక చెన్నకేశవస్వామి రథోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన నూతన రథంపై శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామిని ఉంచి ప్రత్యేక పూజల అనంతరం ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి టెంకాయ కొట్టి గోవిందనామ స్మరణతో రథాన్ని లాగారు. డిసిఎంఎస్ చైర్మన్ చంద్రవేఖర్‌రెడ్డి, గుమ్మడి కాయను కొట్టి రథాన్ని లాగారు. అంతకు మునుపు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మె ల్యేకు ఆలయ అర్చకులు జైరామయ్య, సంతోష్ శర్మలు, పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. నూతన రథోత్స వానికి పూజలు గావించి మడుగు తేరును బ్రాహ్మణులు, వైవ్యులు లాగి కన్యకా పరమేశ్వర ఆలయం వరకు తీసుకొచ్చారు. అనంతరం 3 గంటల తర్వాత రథోత్సవం జరిగింది. పలు గ్రామాల నుంచి తాడిమర్రికి వేలాది మంది భక్తులు తరలి రావడంతో తాడిమర్రి భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవం సందర్బంగా ఎద్దుల పోటీలను, రాతిదూళం లాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి పోటీలను తిలకించారు. డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుబ్బారెడ్డి, అగ్రహారం ఓబిరెడ్డి, ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, చిల్లకొం డాయపల్లి మాజీ సర్పంచు అశ్వర్థ, సాయినాథ్‌రెడ్డి, గుర్రం శ్రీనివా సులు మరికొందరు ప్రముఖులు ఎద్దుల పోటీలను తిలకించారు. గెలుపొందిన వృష భాలకు ఎమ్మెల్యే ఇంకా పలువురు ప్రముఖులు బహుమతి మొత్తాలను అందజేశారు. గ్రామంలో ఇంటింటికీ తమతమ బంధువులను, స్నేహితులను పిలిపించుకోవడంతో గ్రామం అంతా జనసందోహంగా మారింది. మొట్టమొ దటి సారిగా 25 లక్షల వ్యయంతో చంద్రశేఖర్‌రెడ్డి ముందుండి చందాలు వేయించి ఉరవకొండ నుంచి కొత్త రథాన్ని తెప్పించడంతో రథోత్సవాన్ని తిల కించ దానికి చుట్టు పక్కల 30 గ్రామల నుంచి ప్రజలు తరలి రావడంతో తాడిమర్రి వీధిలో ప్రజలతో నిండిపోయాయి. సాంస్కృతిక కార్యక్రమాలను ఈ సందర్భంగా నిర్వహించారు. టపాసులు పేల్చి, డ్రమ్స్ ఏర్పాటు చేయడంతో యువత కేరింతలు కొడుతూ రథం ముందు నడిచారు. కదిరి నుంచి నాయీబ్రాహ్మ ణులు వచ్చి బ్యాండు మేళం వాయించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. సాయంత్రం రథోత్సవం యధావిధిగా దేవస్థానానికి చేరుకుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడిమర్రి ఎస్ఐ డి.లక్ష్మి నారాయణ ప్రత్యేక పోలీస్ బలగాలతో బందో బస్తు నిర్వహించారు. అలాగే రథం దగ్గరకి భక్తులను నియంత్రించడంలో పోలీ సులు చాకచక్యంగా వ్యవహరించి రథాన్ని సవ్యంగా ముందుకు నడిచేలా కృషి చేశారు. దీంతో ప్రజలు చెన్నకేశవుల దర్శనానికి అనుకూలమైంది. ప్రజలంతా స్వామివారికి టెంకాయలు, ఫలపుష్పాలు, కానుకలు సమర్పించి ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన అన్నదాన కేంద్రంలో భోజనాలు చేసి వెళ్లారు. ప్రశాంతంగా నూతన రథోత్సవం జరగడంతో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డికి కమిటీ సభ్యులు, భక్తులు అభినందనలు తెలిపారు. బిసి వెంకటేష్, బిసి వెంకటరమణ భక్తులకు మజ్జిగ సౌకర్యాన్ని కల్పించారు.





రథోత్సవంలోని దృశ్యాలు

# విద్యార్థిని మృతిపై ఎస్‌టి కమీషన్ విచారణ

## - మృతికి కారకులైన వారిపై ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదుకు సిఫార్సు - విద్యార్థిని కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటాం - ఎస్‌టి కమీషన్ చైర్మన్ కుంబా రవిబాబు

చిలమత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

గత నెల 29వతేదీన టేకులోడు గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న విద్యార్థిని మహిత మృతిపై గురువారం ఎస్‌టి కమీషన్ చైర్మన్ కుంబా రవిబాబు పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మాజ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల వసతి గృహంలో విచారణ చేపట్టారు. అయితే విచారణ సందర్భంగా అనేక విషయాలు బట్టబయలం కావడంతో ఎస్‌టి కమీషన్ చైర్మన్ కుంబా రవిబాబు అధికారుల తీరుపై మండిపడ్డారు. మొదట గురుకుల సిబ్బందితో విద్యార్థుల తల్లితండ్రులతో విచారణ చేశారు. కమీషన్ వేసి ప్రశ్నలకు సిబ్బంది సమాచారం ఇవ్వలేక పోయారు. విచారణ అనంతరం కుంబా రవిబాబు మీడియాకు పలు విషయాలను వెల్లడించారు. విద్యార్థిని అనారోగ్యం పాలైన తరువాత విద్యార్థిని పట్ల ఎఎన్‌ఎం, క్లాస్ ఇన్‌చార్జ్ వ్యవహరించిన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. విద్యార్థిని 19న అనారోగ్యం పాలైతే ఆ రోజు తల్లిదండ్రులు ఆసుపత్రిలో చూపించి హాస్టల్‌లో వదిలితే ఆ రోజు నుండి 28వతేదీ తరు వాత విద్యార్థిని అవ్వ వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లేంత వరకు సిక్ రిజిస్టర్‌లో ఎటువంటి ఎంట్రీ లేదన్నారు. విద్యార్థిని మృతి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల పట్ల పలువురు బాధ్యులుగా తేలారన్నారు. ఓ గిరిజన విద్యార్థిని మృతి చెందితే విచారణ చేయకపోవడం, కేసు నమోదు కాకపోవడం దేనికి సంకేతమన్నారు. మృతికి గల కారణాలపై నిగ్గు తేల్చాలని మృతికి కారకులైన ప్రతి ఒక రిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలని సిఫార్స్ చేశారు. అలాగే విద్యార్థిని కుటుం బానికి 8 లక్షల 50 వేల రూపాయల నష్టపరి హారం, 2 ఎకరాల భూమి, తల్లి లేదా తండ్రికి ప్రభు త్వ ఉద్యోగం ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. ఇవన్నీ అమలు అయ్యేలా చూడాలని సబ్ కలెక్టర్ కార్తీక్‌ను ఆదేశించారు. అలాటే విద్యార్థిని మృతికి కారణం అయిన వారిని సస్పెండ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థిని మృతికి కారకులైన వారిపై వెంటనే ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేస్తామన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్‌టి కమీషన్ కమిటీ సభ్యులు వడిత్య శంకర్‌నాయక్, సిఐ వేణుగోపాల్, డాక్టర్ రామకృష్ణ, విద్యార్థి సంఘం నాయకులు బాబావలి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణం, గిరిజన సంఘాల నాయకులు శంకరయ్య, ఎన్.రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌టి కమీషన్ చైర్మన్ కుంబా రవిబాబు

## బిజెపి పార్టీకి మండల అధ్యక్షుడి పదవికి రాజీనామా చేసిన ధనుంజయనాయుడు

రాప్తాడు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీకి మండల అధ్యక్షుడి పదవికి రాజీనామా చేసినట్లు ధనుంజయ్‌నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పార్టీలో ఎంత క్రియాశీలకంగా పని చేసినప్పటికీ జిల్లా అధి ష్టానం, రాష్ట్ర అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల పార్టీ సభ్యత్వంతోపాటు భారతీ య జనతాపార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తన నివాసంలో గురువారం విలేర్లకు రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డికి పంపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో రెండు బల మైన పార్టీలతో శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తూ తన సొంత ఖర్చులతో పార్టీ ఆఫీసును నడిపిస్తున్నప్పటికీ పార్టీ కార్యక్రమాలకు నా సొంత ఖర్చులను పెట్టుకుని పార్టీ కార్యక్రమాలు చేపట్టినా కూడా కేవలం పార్టీలో సామాజిక వర్గాలు మాత్రమే చూసి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. గతంలో రాప్తాడు నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ మనుగడే లేకపోయి నప్ప టికీ నేను ఎంతో కష్టపడి పార్టీని ముందుకు తీసుకురావడం జరిగిందన్నా రు. అయితే ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్నటువంటి సీనియర్లు అయితే నేమి.. పార్టీ నేతలు అయితేనేమి ఈ నియో జకవర్గంలో ఈ సీనియర్లు సాధించి ఒదంటు ఏమీ లేదన్నారు. నాకు కొద్ది కాలంలోనే రాప్తా డు మండల బాధ్యతలు అప్పగించినప్పటి నుం చి క్రియాశీల కంగా నేను పని చేస్తూ ఏ ఒక్క రికీ కూడా ఏ ఒక్క పార్టీ నాయకులకు కూడా భయ పడకుండా నిర్భయంగా సమస్యలను ఎదుర్కొటూ ప్రజా సమస్యలు తెలు సుకుంటూ వాటిని పరిష్కార దిశగా చేసినప్పటికీ పార్టీ గుర్తించకుండా కనీసం నియోజక వర్గంలో వివిధ మండలాల అధ్యక్షులు అభిప్రా యాలను కూడా అడిగి తెలుసుకోకుండా నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్ లను ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. బాధ్యతగా పార్టీ కోసం పని చేసే వాళ్లకి పట్టం కట్టాలని లేనిచో భారతీయ జనతా పార్టీ మనుగడ శూన్యం అవుతుంది అని కూడా ధనుంజయ నాయుడు రాజీనామా లేఖను చూపిస్తూ తెలియజేశారు.


రాజీనామా పత్రాన్ని చూపుతున్న ధనుంజయనాయుడు

## లిఫ్ట్ ప్రమాదంలో ఒకరు మృతి

### - బంధువులను చూసేందుకు వచ్చి ప్రమాదంలో పడ్డారు - లిఫ్ట్ తెగటంతో వృద్ధుడు మృతి

అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలో చంద్ర ఆసుపత్రిలో చంద్ర హాస్పిటల్‌లో లిఫ్ట్ ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఒడిసి మండల శేషయ్యవారి పల్లికి చెందిన దెబ్బై ఏళ్ల అశ్వర్థప్ప అనే వృద్ధుడు.. బంధువులు ఆసుపత్రిలో ఉంటే చూడటానికి వచ్చి లిఫ్ట్ ప్రమాదంలో చనిపోయారు. అనంతపురంలోని చంద్ర ఆసుపత్రిలో షాకింగ్ ఇన్సిడెంట్ వెలుగు చూసింది. లిఫ్ట్ తెగిపడి అశ్వర్థప్ప అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడు అశ్వర్థప్ప సత్యసాయి జిల్లా వాసి, చంద్ర ఆసుపత్రిలో ఉన్న బంధువులను చూసేందుకు వచ్చాడు అశ్వర్థప్ప.. నాలుగో ఫ్లోర్‌లో ఉన్న అతడు లిఫ్ట్ కోసం ఎదురు చూస్తున్నాడు. అయితే లిఫ్ట్ రాలేదు. అప్పటికే అశ్వర్థప్ప కాలు లోపలికి పెట్టడంతో నాల్గవ ఫ్లోర్ నుంచి అమాంతం గ్రౌండ్ ఫ్లోర్‌లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ లిఫ్ట్ ప్రమాదం దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అయ్యాయి. అయితే అసలు లిఫ్ట్ రాకుండా డోర్ ఎందుకు తెరుచుకుందనే అనుమానం వ్యక్తమవుతోంది. సరైన మెయింటెనెన్స్ లేక పోవడం వల్లే లిఫ్ట్ రాకుండానే లిఫ్ట్ గేటు తెచుకుందని అశ్వర్థప్ప కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పది రోజుల క్రితమే లిఫ్ట్ మెయింటెఎన్స్ చేపిం చామని సిబ్బంది చెబుతున్నారు. మరి లిఫ్ట్ ఫోర్త్ ఫ్లోరుకు రాకుండా గేటు ఎలా ఓపెన్ అవుతుందని బంధువులు ప్రశ్నిస్తున్నారు.

## తొలగించిన ఎస్పీఓలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### - ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడుకి వినతిపత్రం

అనంతపురం క్రైం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఎస్‌పిఒ 2156 మంది ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రగతి శీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్. ఈ కార్యక్రమంలోపిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. కరోనా సమయంలో జీవో నెంబర్ 111 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చెక్ పోస్టలలో మధ్యం, ఇసుక, స్మగుల్ గూడ్స్ ఇలాంటివి రాష్ట్రంలోకి రాకుండా అరికట్టడానికి 2156 మంది నిరుద్యో గులను ఎస్‌పిఒలు ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఈ ఎస్‌పిఒలను రెండు సంవత్సరాల తర్వాత తీసివేయకుండా పర్మినెంట్ చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పి అటు తర్వాత 2156 మంది ఎస్పీఒలను నిర్దాక్షిణంగా తొలగించారన్నారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్, పవన, శ్రీనివాసులు, రమేష్, కె.రామాంజినేయులు, పి. మహేష్ నాయక్, ఆంజినేయులు, నిషార్, మణికంఠ పాల్గొన్నారు.


అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడుకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## కురుబలకు రాజకీయంగా అవకాశం ఇవ్వండి

### - లోకేష్‌తో కురుబ నాయకులు భేటి

అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర కొనసాగిస్తున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్దయర్శి నారా లోకేష్ అనంతపురం జిల్లా కురుబ సంఘం కార్యవర్గ సభ్యులకు ప్రత్యేకమైన సమయం కేటాయించడం జరిగింది. ఇందులోభాగంగా జిల్లా రాజకీయ పరిస్థితులతోపాటు, అత్యధిక సంఖ్యా బలం ఉన్న కురుబలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తే కచ్చితంగా గెలిపించుకుంటామని కురుబ సంఘం నాయకులు నారా లోకేష్‌ని కోరడం జరిగింది. అందుకు లోకేష్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్‌ని కలిసిన వారిలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు బిల్లే ఈశ్వరయ్య, గౌరవ సలహాదారుడు డాక్టర్ నారాయణ ఉన్నారు.


నారాలోకేష్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న కురుబ సంఘం నాయకులు

## విమర్శలు మాని మీరేం చేశారో.. చెప్పండి

### - వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేప దుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని, టీడీపీ నేతలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు విశ్వసించే పరిస్థితి ఉండదని, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో నగరాధ్యక్షురాలు కృష్ణవేణితో కలిసి ఆమె గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నారా లోకేస్ యువగళం పాదయాత్రలో అసత్యాలు తప్పా వాస్తవాలు మాట్లాడటం లేదన్నారు. తన తండ్రిలాగా వాస్తవాలు మాట్లాడితే తల ముక్కలు అవుతుందేమోనన్న శాపం నారా లోకేష్‌కు కూడా ఉన్నట్లు ఉందన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఏం చేశారో చెప్పుకోలేని అసమర్ధ రీతిలో టీడీపీ పాలకులు ఉన్నారన్నారు. మీ పాలనలో చేసింది ఏమీ లేక, చెప్పుకోవడానికి ఏమీ లేక విమర్శలకు పరిమితం అవుతున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ఎమ్మెల్యే అనంత వెంటకరామిరెడ్డిపై అనవసర ఆరోపణలు చేస్తే మహిళలే బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ మహిళా నేతలు శోభ, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి

### జిల్లా బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఘన సత్కారం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బార్ అసోషియేషన్ ప్రధాన కార్యద ర్శిగా ఎన్నికైన ఎరుకుల వెంకట రాముడును ఆ సంఘం నేతలు గురువారం ఘనంగా సత్కా రిం చారు. ఏపి ఎరుకుల ప్రజా సంక్షే మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి, జిల్లా అధ్యక్షురాలు ముత్యాలమ్మ ఆధ్వర్యంలో వెంకట రాముడిని పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే సుంకన్న, జిల్లా కార్యదర్శి నాగార్జున, మహిళా విభ్యాగం జిల్లా కార్యదర్శి లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.


బార్ అసోషియేషన్ నాయకుడిని సత్కరిస్తున్న ఎరుకుల సంఘం నేతలు

## నిబంధనల్లో కచ్చితత్వం పాటించండి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

జెఎన్‌టియు ఉద్యోగులు విధుల్లో.. నియమ నిబంధనలను కచ్చితత్వం పాటించడంతోపాటు విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని విసి రంగ జనార్ధన్ సూచించారు. జెఎన్‌టియు పరిధి లో పలు విభాగాలను, పలు తరగతి గదులను విసి రంగ జనార్ధన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలలో రికార్డులను పరిశీలి ంచారు. తరగతి గదులలో విద్యార్థుల హాజరును తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. దీం తోపాటు ల్యాబోరేటరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అం శాలపై విద్యార్థులు, అధ్యాపకులతో ఆరాతీశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ భవాని, సుదర్శన్‌రావు, భానుమూర్తి, అరుణకాంతి, విశాలి, దిలీప్‌ల తోపాటు హెచ్ఒడిలు, సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న విసి రంగ జనార్ధన్

## నిబంధనల్లో కచ్చితత్వం పాటించండి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

జెఎన్‌టియు ఉద్యోగులు విధుల్లో.. నియమ నిబంధనలను కచ్చితత్వం పాటించడంతోపాటు విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని విసి రంగ జనార్ధన్ సూచించారు.జెఎన్‌టియు పరిధి లో పలు విభాగాలను, పలు తరగతి గదులను విసి రంగ జనార్ధన్ గురు వారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలలో రికార్డు లను పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థుల హాజరును తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. దీంతోపాటు ల్యాబోరేటరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై విద్యార్థులు, అధ్యాపకులతో ఆరాతీశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భవాని, సుదర్శన్‌రావు, భానుమూర్తి, అరుణకాంతి, విశాలి, దిలీప్‌లతోపాటు హెచ్ఒడిలు, సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వడమే ముఖ్యమంత్రి లక్ష్యం

### - ప్రతి ఇంటికి ఉచిత వైద్యం - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

గ్రామీణ, ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో గల విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం క్లీనిక్‌లోగల వైద్య పరికరాలను, మందులను తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో (కుటు ంబ డాక్టర్ విధానం) ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. పోతుకుంట గ్రామంలో 24 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఈ క్లినిక్‌ను ప్రారంభించడం, ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడం నాకెంతో సంతోషంగా ఉందని, ఇందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు పట్టణంలోని కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా గ్రామీణ ప్రాంతాలలోనే రోగులకు వైద్యం అందించ దంతోపాటు గ్రామాలలో కూడా ఓపి విభాగం కూడా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ సెల్వియా సల్మాన్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఎంపిహెచ్ఓ శివయ్య, పోతుకుంట సర్పంచు నాగవేణి, ఎంఎల్‌హెచ్‌పి , సచివాలయ సిబ్బంది, ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎం శ్యామల, హెల్త్ అసిస్టెంట్ ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

## సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

అనంతపురం క్లాక్ టవర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

గురువారం చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్థాని క మూడవ రోడ్డులోని శ్రీ షిరిడి సాయి మం దిరం లో ఉదయ ం 8.30 గంటల నుండి శాస్త్రో క్తంగా భక్తిశ్రద్ధలతో మామిడి ఆకులు, అరటిపిలకలు, పూల మాలలతో అందముగా అలంకరించి ఉన్న మండపములో శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి వారికి అభిషేకము, మహామంగళ హారతి, తీర్థప్ర సాదవినియోగము నిర్వహించబడింది. గురువారం కావడ ంతో శ్రీసాయి నాథులవారు ప్రత్యేక అలంక రణలో భంక్తులకు దర్శనమిచ్చారు, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


శ్రీ సత్యనారాయణ స్వామి

## ఫ్లెక్సీలపై తెలుగు తమ్ముళ్ల రగడ

గార్లదిన్నె, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో నారా లోకేస్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం కోటంక మర్తాడు గ్రామాలకు ప్రవేశించగా గార్లదిన్నెలో నారా లోకేష్ సభ స్థలం వద్ద ఫ్లెక్సీలపై తెలుగు తమ్ముళ్ల రగడ ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు చెప్పలేనంత మాటలతో ఒకరిపై ఒకరు దూషించుకోగా అక్కడ ఉన్నటువంటి ఆ గ్రూపుకు చెందిన నాయకులు కలగజేసుకుని ఇరు వర్గాలను సర్ది చెప్పి పంపే వేశారు.

## రెండో రోజు పదో తరగతి పరీక్షలకు 331 మంది గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్ష భాగంగా గురువారం రెండో రోజు జరిగిన పరీక్షకు 331 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 139 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 :45 గంటల వరకు జరిగిన పదో తరగతి రెగ్యులర్ పరీక్షకు 29848 మంది విద్యార్థులు హాజరు కావాలసి ఉండగా 29517 మంది మాత్రమే హాజరై మిగిలిన 331 మంది గైర్హాజరయ్యారని డిఈఓ ఎం.సాయిరామ్, ఏసి గోవిందునాయక్ తెలిపారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఒక కేంద్రాని , డీఈఓ 8 కేంద్రాలను, ఏసి ఒకటి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 49 కేంద్రాలను తనిఖీ చేశారు.

## ఎమ్మెల్యే అనంత సవాల్‌ను స్వీకరించే దమ్ము టీడీపీ నేతలకు ఉందా..

### - వైసీపీ నేత ఆలమూరు శ్రీనివాసరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అనంతపురం నగరం మీదుగా జరుగుతున్న ఫోర్‌లైన్ రోడ్డు విస్తరణ పనులు టీడీపీ హయాంలో మంజూరైనట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరించే దమ్ము టీడీపీనేతలకు ఉందా అని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..

యువగళం పాదయాత్రలో అసత్యా లు, ఆరోపణలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాన్ని నారా లోకేష్‌ను అడ్డుపె ట్టు కుని స్థానిక అసమర్థ టీడీపీ నేతలు ప్రయత్నించారన్నారు. అయితే అనం తపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అభివృద్ధి తప్పా అవినీతి మరకలు కనిపించ వన్నారు. అభివృద్ధి లో సంక్షేమంలో, అనంత వెంకటరామిరెడ్డి ముందుంటారని, అవి నీతి, దౌర్జాన్యాలు, కబ్జాలు చేయడం చేతకాదన్నారు. ఐటి మంత్రిగా చేశానని చెప్పు కునే నారా లోకేష్ ఎన్ని నెంబర్లు డయల్ చేస్తే ఫోన్ పని చేస్తుందో కూడా తెలియని దద్దమ్మ అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి చేసున్న అభివృద్ధి సంక్షేమ పథ కాలతో టీడీపీ గుండెల్లో రైళ్ల పరిగెదుతున్నాయని, అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్న ప్రజలు ఎవరూ వాటిని విశ్వసించే పరిస్థితి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఎన్ని కుట్రలు చేసిన మరోమారు నగరంలో ఎమ్మెల్యే గా అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్రంలో ముఖ్యమంత్రివగా వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ సాంస్కృతిక విభాగం రీజనల్ కోఆర్డినేటర్ రిలాక్స్ నాగరాజు, కార్పోరేటర్ శ్రీనివాసులు, వైసీపీ బీసీ సెల్ నాయకుడు గోగుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ నేత ఆలమూరు శ్రీనివాసరెడ్డి

## సమయానికి ముందే ఆన్సర్‌సీట్స్ లాగేసుకుంటున్న ఇన్విజిలేటర్లు

### - పామిడి పరీక్షా కేంద్రల్లో 'పది' విద్యార్థుల్లో టెన్షన్.. టెన్షన్..

పామిడి, ఏపిల్ 06 ప్రభాతవార్త

'పది' విద్యార్థులు టెన్షన్.. టెన్షన్‌గా పరీక్షా కేంద్రాలకు వెళ్తుండటంతో ఇదే మిటని కొందరు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్తున్న విద్యార్థుల వద్ద ఆరా తీయ టం కనిపించింది. దీంతో అటువైపుగా వెళ్తున్న విలేఖరులు పరిశీలించగా సమయానికి ముందే ఇన్విజిలేటర్లు ఆన్సరోసీట్స్ లాగేసుకుంటు న్నారని విద్యా ర్థులు వెళ్ళడిస్తుండటం ద్వార అసలు విషయం బహిర్గతమైంది. ఈనెల 3వ తేది నుండి 15వ తేది వరకూ 'పది' పరీక్షలకు షెడ్యూల్‌ను విడుదల చేసిన ప్రభుత్వం ఉదయం 9.30 నుండి మద్యాహ్నం 12.45 వరకూ పరీక్షలను నిర్వహిస్తోంది. పామిడిలో ప్రభుత్వ టిసి ఉన్నత పాఠశాల, సరస్వతి విద్యా మందిరం, ఎస్ఎఫ్ఎస్ పాఠశాలల్లో అధికారయంత్రాగం పరీక్షా కేంద్రా లను ఏర్పాటు చేయగా ఆయాకేంద్రాల్లో 778 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు అధికార వర్గాల ద్వార తెలుస్తోంది. ఇదివరకూ 'పది' పరీక్షల్లో ప్రతి సబ్జెక్టును పేపర్-1, పేపర్-2గా విభజిస్తూనే వాటికి బిట్ పేపర్ జోడించి పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసింది. ఈనేపద్యంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం పేపర్-1, పేపర్-2, బిట్ పేపర్ పాతపద్దతిని రూపుమాపి కేవలం ఆరు పేపర్లతో 'పది' పరీక్షల నిర్వాహణ జరిగేలా నూతన విధానాన్ని తీసుకొచ్చి అమలు చేస్తుండగా ప్రభు త్వ నిభందనలకు అనుగుణంగా అటు ప్రభుత్వ ఇటు ప్రవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ పాఠ్యాంశాలను పూరి చేశారు. పరీక్షలు జరుగుతున్నాయ్.. కష్టపడి చదువుకున్నాం.. బాగా రాస్తాం.. మంచి ఉత్తీర్ణత సాధిస్తామన్న ధీమాతో పరీక్షా కేంద్రాలకు వెళ్తున్న విద్యార్థుకు ఇన్విజిలేటర్ల రూపంలో భయం వెంటాడుతోదన్నది పలువురి వాధన. సమయంలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకుంటున్న విద్యార్థులకు ఇన్వి జిలేటర్లు ప్రశ్నాపత్రాలు, ఆన్సరోసీట్స్‌ను ఆలస్యంగా ఇస్తూనే ఇంకా సమయం ఉన్నప్పటికీ ఆన్సరోసీట్స్‌ను లాగేసుకుంటున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. పామిడిలోని మూడు పరీక్షా కేంద్రాలు ఉండగా కేవలం ఎస్ఎఫ్ఎస్, ప్రభుత్వ టిసి ఉన్నత పాఠశాలల్లోనే ఇలాంటి తతంగం జరుగుతున్నట్లు పరీక్షా కేంద్రాల నుండి బయటకు వస్తున్న విద్యార్థులు బహిర ంగంగానే వెల్లడిస్తుండటం అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. సమయానికి ముందే ఇన్విజిలేటర్లు ఆన్సరోసీట్స్‌ను లాగేసుకుంటుండటం కారణంగా జరుగుతున్న విషయాన్ని బయటకు చెప్పులేక.. పరీక్షల్లో రాయాలనుకున్నది రాయలేక విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పామిడి 'పది' పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ప్రశ్నాపత్రాలు, ఆన్సరోసీట్స్‌ను ఆలస్యంగా ఇస్తూ సమయం ఉండగానే ఆన్సరోసీట్స్‌ను లాగేసుకుంటూ వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఇన్విజిలేటర్లపై చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా పటిష్టమైన విధానాన్ని అమలు చేసూనే విద్యార్థులంతా భయాందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను రాసేలా వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు కోరుతున్నారు.

## అర్హతే ప్రమాణంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

### - గడపగడపలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్,ఏప్రిల్06ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి గడపలోని వారికి అర్హతే ప్రమాణంగా సంక్షేమ ఫలాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందివడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సర్పంచ్ అంజినేయులు యాదవ్,మండల,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావడం జరిగింది.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ లకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు.

అనం తరం జగనన్నే మా భవిష్యత్ కిట్లు అందచేశారు. కార్యక్ర మంలో ఎంపిపి గుజ్జల వరలక్ష్మి,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ మఠం శ్యామ్ సుం దర్ శాస్త్రీ,యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, పవన్ కుమార్,జెడ్పిటిసి చంద్ర కుమార్, మాజీ మార్కెట్ యార్డ్‌చైర్మన్ నాగేశ్వరరెడ్డి,నాయకులు, పూజా రిరామ్మోహన్, జయకృష్ణారెడ్డి, వై.రామకృష్ణరెడ్డి ,బానుకోట శివ,ఉట్టీ బాల కృష్ణ, గుజ్జలఈశ్వరయ్య, ఓబిరెడ్డి ,లాల్‌స్వామి, జగనాథ్‌రెడ్డి, రామ కృష్ణరెడ్డి, అధికారులు ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, శ్రీవాసులురెడ్డి, అంజి నేయులు, సోమశేఖర్, నల్లప్ప, పవన్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, విఆర్ఓ రమేష్, స్థానిక నాయకులు, సచివాలయసి బ్బంది, వార్డు సభ్యులు,వల ంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను అంద జేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.


జగనన్నే మా భవిష్యత్ కిట్లును పంపిణీ చేస్తున్న దృశ్యం.

## అవినీతి చేయలేదని ప్రమాణం చేస్తావా నేను సిద్ధం నీవు సిద్దమా

### - ఎమ్మెల్యే అనంతకు సవాల్ విసిరిన వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం క్లాక్ టవర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

గురువారం అనంతపురం అర్బన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నా 10 సంవత్సరాలల రాజకీయ జీవాతంలో నేను చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. నారాలోకేష్ పాదయాత్రలో జన స ందోహం చూసి జీర్ణించుకోలేక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టరు. మున్సిపల్ చైర్మన్‌గా నేను చేసిన అభివృకి లప్పటి ప్రధాని పీవీ నరసి ంహారావు అభినందించి, అనంతపురం మున్సిపాలిటీని అదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారని తెలి పారు.విభజన హామిలలో భాగ ంగా కేంద్ర ప్రభుత్వ ం అనంతకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కేటాయించిందని, దాన్ని మేము పూర్తి చేశామని, తిరిగి ఎన్నికలలో గెలవనందున ప్రారంభిచలేదన్నారు.40 ఏళ్ల రాజకీయ జీవితమన్నావు ఏనాడైనా ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో గాని శాసన సభతో గానీ మాట్లాడవా అని పేర్కొన్నారు. నగరంలో మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా నేనే అభివృద్ధి చూశానన్నారు. 72 ఎకరాలలో సెంట్రల్ పార్కును, ఎమ్మెల్యే అయిన అయిన తర్వాత 100 ఎకరాల్లో అభి వృద్ధి చేశానన్నారు.సూర్య నగర్ రోడ్డు, హౌసింగ్ బోర్డ్ రోడ్డు, బస్టాండ్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ రోడ్డు, శ్రీనగర్ కాలని 80 ఫీట్ రోడ్డు, నేను అభివృద్ధి చేసినవే అన్నారు. పార్టీలు పక్కన పెట్టి ఇండిపెండెంట్‌గా పోటీ చేద్దామని నాకంటే ఒక్క ఓటు నీకు ఎక్కువగా వచ్చిన రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్ప్కుకుంటానని చౌదరి సవాల్ విసిరారు. నీవు ఏ అవినీతికి పాల్పడలేదని, మీ ఇంటి దగ్గరే ఉన్న అంజనేయ స్వామి గుడిలో ప్రమాణం చేస్తావా అన్నారు.


వైకుంఠం ప్రభాకర్ చౌదరి

## లోకేష్ పాదయాత్రతో ధర్మవరంచ, రాప్తాడు నియోజకవర్గాల టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం - టిడిపి నేతలు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో

నారా లోకేష్ పాదయాత్రలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గ టీడీపీలో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. పాదయాత్రకు అనుకున్న దాని కంటే మంచి స్పందన లభించడంతో నాయకుల్లో ఆనందం కనిపిస్తోంది. పాదయాత్రకు తరలి వచ్చి.. విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. మార్చి 30న చెన్నేకొత్తపల్లి మండలంలోకి పాదయాత్ర ప్రవేశించిన రోజు నుంచి ఈ నెల 5వ తేదీ, ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలంలోకి పాదయాత్ర ప్రవేశించే వరకు ఒకటే జన స్పందన కనిపించిందన్నారు. ప్రత్యేకించి మహిళలు, యువత ధర్మవరంతోపాటు ఎస్కేయూ, రాప్తాడులో పెద్ద ఎత్తున తరలి వచ్చారన్నారు. తమ సమస్యలు చెప్పుకోవడం, అలాగే లోకేష్ కొన్ని హామీలు ఇవ్వడం ఈ పాదయాత్రలో ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన అంశాలన్నారు. లోకేస్ పాదయాత్రతో జాకీ పరిశ్రమ అంశం మీద రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి చర్చకు దారి తీసిందన్నారు. లోకేస్ అడిగిన వాటికి సమాధానం చెప్పలేక వైసీపీ నాయకులు దూషణలకే పరిమితమయ్యా రన్నారు. ఇంత పెద్ద ఎత్తున పాదయాత్రకు తరలి వచ్చి విజయవంతం చేయడంపై సునీత, శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిజేశారు. మరోవైపు పాదయాత్ర తరువాత రాప్తాదులో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని, వైసీపీ నేతలు కూడా ఈ యాత్ర గురించి ఎక్కువగా చర్చించుకుంటున్నారని తెలిపారు. ధర్మవరం తేదేపా పార్టీలో గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్త ఉత్సాహం కనిపి స్తోందని వారు చెప్పారు. నాయకత్వ లేమితో ఇబ్బంది పడుతున్న ధర్మవరంకు శ్రీరామ్ రాకతో పార్టీ శ్రేణుల్లో కొత్త ధైర్యం వచ్చింది అనిచెప్పారు. ముఖ్యంగా నారా లోకేస్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయని, పాద యాత్ర తరువాత శ్రీరామ్ మీ వద్దకు వస్తారు.. మీకు అండగా ఉంటారంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యల మీద పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని మాజీ మంత్రి సునీత చెప్పారు. చిన్న చిన్న కారణాలతో పార్టీకి దూరంగా ఉంటున్న నాయకులు సైతం మళ్లీ పార్టీలో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. శ్రీరామ్ నాయత్వంలో ఈ సారి ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్న టాక్ నడుస్తోందని మాజీ మంత్రి చెప్పారు. మరోవైపు లోకేష్ ఎమ్మెల్యే కేతిరె డ్డిపై చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రమంతటా ఇచ్చి చర్చకు దారి తీసిందని వివరించారు.


మాజీ మంత్రి పరిటాల సునీతతో పరిటాల శ్రీరామ్

## కుంభకోణాల్లో ఇరుక్కున్న లోకేష్‌కు జగన్‌ను విమర్శించే అర్హతెక్కడిది..?!

( మొదటి పేజీ తరువాయి ) విడ్డూరంగా ఉందన్నారు. గాలిమరల ఏర్పాటుకు భూసేకరణలో రైతుల నోళ్లు కొట్టి వేల కోట్లు సంపాదించాడని ఇలాంటి వారిని వెనుక పెట్టుకుంటే లోకేష్ నిండా మునిగిపోవడం ఖాయమన్నారు. టీడీపీ అటు అసెంబ్లీలోనూ, ఇటు బయట నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ యం. నరసింహులు, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, షేక్షానుపల్లి సర పంచ్ లింగన్న, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ బోయ సుంకన్న, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, నాయకులు వెంకటరెడ్డి, లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

**SREE SAI SIDDARTHA COLLEGE OF EDUCATION**
RAVIVENKATAM PALLE(V), TADIPATRI (M) ANANTAPUR DiSt).
Email: sreesalsiddartha.principal@gmail.com.

**ADMISSION NOTIFICATION FOR SPOT (CATEGORY -A) and MANAGEMENT QUOTA (CATEGORY -B) 2022**

**Institutional Spot Admissions and cat 'B' (Management Quota) Admission on 10-04-2023.**

The EDCET-2022 Qualified/ Not qualified/ Not appeared in CET candidates are hereby informed that the institutional spot admissions (Category -A) and Management Quota (Category -B) admissions will take up on 10-04-2023 as Per APSCHE Notification Schedule for the academic year 2022 - 2024.
***Interested candidates may apply on or before 10-04-2023.***
**Eligibility:** 50% Aggregrate in Degree / PG(OC),
40% Aggregrate in Degree/PG (BC/SC/ST)
EDCET - 2022 Qualified Not qualified.

Further details contact: **9652042689,9390857940**

# 'దసరా' విజయం ప్రేక్షకులందరిదీ'

నాని హీరోగా నటించిన తాజా చిత్రం దసరా. మార్చి 30న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుద లైంది.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈచిత్రంలో కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోంది. ఈసందర్భంగా కరీంనగర్‌లో దసరా బ్లాక్‌బస్టర్ ధావత్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు బిఎండబ్ల్యు కారును నిర్మాత సుధాకర్ చెరుకూరి




బహూకరించారు. దసరా యూనిట్ సభ్యులందరికీ 10 గ్రాముల బంగారు కాయిన్స్‌ను కానుకగా ఇచ్చారు. హీరో నాని మాట్లాడుతూ, దసరా సినిమాను బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని అన్నారు. థియేటర్లలో ఎంత పెద్దగా సెలబ్రేట్ చేసుకుంటున్నారో మేం చూశామని, మా కడుపు నిండిపోయిందన్నారు.. ఈ చిత్రం గెలుపు యూనిట్‌తోపాటు ప్రేక్షకులందరిదీ అన్నారు. ప్రేక్షకులకు మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, దీక్షిత్ శెట్టి తదితరులు మాట్లాడారు.

# విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిళ చిత్రం విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధంగా ఉంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత ఎలైడ్ కుమార్‌తో పాటు దర్శకుడు వెట్రిమారన్‌ను కలిసి తెలిపారు. గురువారం మేకర్స్ ఈసినిమా టైటిల్‌తోపాటు విడుదల తేదీని ప్రకటించారు.. తెలుగులో విడుతలై



పార్ట్1 పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఏప్రిల్ 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.. వెట్రి మారన్ రచన, దర్శకత్వం వహించిన చిత్రం విడుతలై పార్ట్1. ఈచిత్రం ఒక తీవ్రమైన క్రైమ్ ప్రొసీజర్ థ్రిల్లర్ అన్నారు. ఇది తిరుగుబాటు నాయకుడైన పెరుమాళ్, ఆపరేషన్ ఘోస్ట్ హంట్ కింద అతన్ని పట్టుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్న పోలీసు అధికారులు చుట్టూ తిరుగుతుంది.. సూరి కుమారేశన్ పాత్రను పోషిస్తున్నారు. గౌతమ్ మీనన్, రాజీవన్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 31న విడుదలై ప్రశంసలు అందుకుంది. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 15న గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోరాబోతున్న చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో..చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు.. తాజాగా ప్రిన్స్ హెన్రీ సంగీతం అందించిన



చిత్రం నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను నటుడు ప్రియదర్శిచే విడుదల చేశారు.. కథా నేపథ్యాన్ని బట్టి 80ల్లో నాటి రెట్రోమ్యూజిక్‌ను గుర్తుచేసేలా కంపోజింగ్, ట్యూన్ కన్పిస్తున్నాయి.. ప్రియదర్శి మాట్లాడుతూ, పాట చాలా బాగుందన్నారు. మంచి టీం దొరికిందన్నారు.. ఇలాంటి కథలు ఎంచుకున్నందుకు చైతన్యకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ఈచిత్రంమంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావు, సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, శ్రీనివాస్ మౌళి, నిర్మాత యష్ గంగినేని, దర్శకుడు చెందు ముద్దు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోందని మేకర్స్ తెలిపారు.



# ఛాలెంజింగ్ రోల్ చేశా

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం ఏప్రిల్7న (శుక్రవారం) విడుదల అవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో కథానాయికల్లో ఒకరైన మేఘా ఆకాష్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం.

**ఈచిత్రంలోకి ఎలా వచ్చారు?**
సుధీర్‌వర్మగారు ఈకథ చెప్పారు. కథ చాలా బాగుంది.. అయితే ఇందులో నాది సవాల్‌తో కూడిన పాత్ర..ఇది నాకు డిఫరెంట్ రోల్.. ఇలాంటి పాత్ర ఇది వరకుచేయలేదు. ఈ ఛాలెంజ్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఒక రెండు రోజులు తర్వాత ఓకే చెప్పాను..

**మీ పాత్రలో ఉన్న ఛాలెంజ్ ఏంటి?**
ఇందులో నాది చాలా ఆసక్తికరమైన పాత్ర. కామెడీ, ఇంటెన్స్, ఇలా అన్ని వేరియేషన్స్ ఉన్న పాత్ర.. ఇందులో కొన్ని సీన్లు ఉన్నాయి.. అలాంటి సీన్లు నాకు కొత్త.. అది సవాల్‌గా అన్పించింది.. ఈ కథలో నాది కీలకమైన పాత్రే. జర్నీ చాలా సరదాగా సాగింది.

**రవితేజగో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారు పెద్దస్టార్. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సెట్‌లోనాకు ఏదైనా సీన్ కష్టం అన్పిస్తే.. నాకు వచ్చే వరకుఎదురుచూస్తారు. డైలాగులు ప్రాక్టీసు చేయిస్తారు. బ్రేక్‌లో అయన చెప్పే మాటలు చాలా సెన్సిబుల్‌గా ఉంటాయి.. రవితేజగారి నుంచి చాలా విషయాలునేర్చుకున్నాను. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్‌ఎక్స్‌పీరియన్స్.

**ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
కథ అంతా చాలా కొత్తగా అన్పించింది.. స్టోరీలైన్ చాలా నచ్చింది.. చాలా డిఫరెంట్‌గా ఉంది.. ఓ పెద్ద హీరో ఈ కథను చేయటం సర్‌ప్రైజ్‌గా అన్పించింది.

**రావణాసుర గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే?**
టైటిల్‌లో 'హీరోయిన్స్ డునాట్ ఎగ్జిస్ట్' అన్నారు కదా.. అదే ఇందులో చాలా ముఖ్యమైన పాయింట్

**రావణాసుర నుంచి ప్రేక్షకులు ఏం ఆశించవచ్చు?**
ఈచిత్రంలో చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.. ప్రతి మలుపులో ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది.. ప్రేక్షకులందరూ కచ్చితంగా థ్రిల్ ఫీలవుతారు.

**ఈచిత్రంలో ఫరియా, పూజిత, అను కూడ ఉన్నారు కదా.. వారితో మీ కాంబినేషన్ ఎలా ఉంటుంది?**
నాకు ఫరియా, పూజితో కాంబినేషన్ సీన్లు ఉన్నాయి.

**సుధీర్‌వర్మతో పనిచేయటం ఎలా అన్పించింది?**
సుధీర్‌వర్మగారు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. తనకేం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. అయనకి ఓపిక, సహనం ఎక్కువ. మొదటిరోజు రవితేజగారితో షూట్ చేస్తున్నపుడు నాకు డైలాగులు సరిగ్గా రాలేదు.సుధీర్‌వర్మగారు నా దగ్గరికి వచ్చి కావాల్సినంత సమయం ఇచ్చి రిలాక్స్ అవ్వమని చెప్పారు.. కాసేపటికి కుదురుకుని మళ్లీ నేర్చుకున్నాను. ఒక యాక్టర్‌కి చాలా కంఫర్ట్ జోన్ ఇస్తారాయన.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
విజయ్ అంటోనీగారితో ఒక సినిమా ఉంది. అలాగే మా అమ్మగారి సమర్పణలో కూడ ఒక సినిమా చేస్తున్నా.. తెలుగులోకొన్ని కథలు వింటున్నా.

# కుమార్ కాసారంపై ప్రశంసల జల్లు

నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన కుమార్ కాసారంకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే మక్కువ. బిటెక్ పూర్తి చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ షార్ట్ ఫిల్మ్సులో యాక్ట్ చేయటం మొదలుపెట్టారు. అయినప్పటికీ సినిమాలపై అతని ప్రేమ ఎపుడూ తగ్గలేదు. సినిమా పరిశ్రమలో వృత్తిని



కొనసాగించటానికి తన ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టారు.. మజిలీ, ఓ బేబీ, సర్‌అండ్ కొండ వంటి సినిమాల్లో యాక్టర్‌గా నిడివి తక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నారు. మీటర్ మూవీ దర్శకుడు రమేష్ యూట్యూబ్‌లో కుమార్ కాసారం షార్ట్‌ఫిల్మ్‌ను చూసి ఇంప్రెస్ అయి మీటర్ మూవీలో మంచి పాత్ర లభించింది. అంతేకాదు హీరో కిరణ్ అబ్బవరం మీర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వీరిద్దరి షార్ట్‌ఫిల్మ్ జర్నీని గుర్తుచూస్తే, కుమార్ కాసారం ప్రతిభ, కృషిని అందరి ముందు అభినందించటంతో కిరణ్ అబ్బవరం మీద ప్రేక్షకులకు అభిమానం మరింత రెట్టింపైంది. ఇదిలా ఉండగా కుమార్ కాసారం ఇప్పటికే ఓపెద్ద బ్యానర్‌లో హీరోగా ఓచిత్రాన్ని పూర్తిచేశారు.

# 'రావణాసుర'లో రవితేజను చూసి ప్రేక్షకులు షాక్ అవుతారు

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం ఏప్రిల్7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మిత అభిషేక్ నామా ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



**రావణాసుర కర్త, కర్మ, క్రియ మీరే అని అందరూ చెబుతున్నారు?**
లేదండీ.. అంతా హీరో రవితేజగారిది.. ఆయనే కథని ఫైనల్ చేసి నన్ను పిలిచి సినిమా చేయమని చెప్పారు.. రవితేజగారు కూడ ఇందులో ఒక నిర్మాత.

**శ్రీకాంత్ ఈ కథ మీకు చెబుతన్నపుడు మీకు ఎక్సయిటింగ్‌గాఅన్పించిన అంశాలు ఏంటి?**
ఇంతవరకూ రవితేజగారు ఇలాంటి సినిమా చేయలేదు.. ఈసినిమా చూసిన తర్వాత రవితేజగారు ఇలా కూడ చేయగలుగుతారా;? అని ప్రేక్షకులు షాక్ అవుతారు.. కొత్త కాన్సెప్ట్. ఇది వర్క్ అవుట్ అయితే హీరోలు ఇలాంటి మరిన్ని కథలు ప్రయత్నిస్తారు.

**ఒకపుడు చిన్న సినిమాలు సొంతగా చేసు కునేవారు. ఇపుడు పెద్దసినిమాలు కూడ సొంతగావిడుదల చేసుకునే పరిస్థితి రావటానికి కారణం?**
అది నిర్మాత బట్టి ఆధారపడి ఉంటుంది.. ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా, మనమే సొంతగా విడుదల చేస్తామనిముందే అనుకున్నాం.. లాభమైనా నష్టమైనా మనం బలంగా నమ్మిన కంటెంట్‌ను మనమే విడుదల చేద్దామని భావించాం.

**మరి ఇందులో రిస్క్ ఉంటుందా?**
ఒక కథ నచ్చి, దానిపై నమ్మకంతోనే డబ్బుపెట్టాం.. నమ్మకం ఉన్నపుడు వేరేవాళ్లకి ఇవ్వటం ఎందుకు? మేం నమ్మిన సినిమా మేమే విడుద లచేస్తున్నాం.. కథ విన్నపుడు నుంచే రావణాసురపై నమ్మకంగా ఉన్నాం.

**రవితేజకు ఈ మూవీ ఎలా ఉండబోతుంది?**
ప్రేక్షకులు థ్రిల్ అయిపోయి షాక్‌లో ఉంటారు. రవితేజగారిని ఇంతక కొత్త కోణంలో చూసే సరికి అదిరిపోయింది కదా అనే ఫ్యాక్టర్ వస్తుంది.. ఇంటర్వెల్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.. ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**సుశాంత్ పాత్ర గురించి?**
ఒక ఇన్నోసెంట్ ఫేస్‌తో ఫ్రెష్‌గా ఉండాలని సుశాంత్‌ను అనుకున్నాం.. ఇందులో ఆయన చాలా కొత్తగా కన్పిస్తారు.

**అభిషేక్ పిక్చర్స్ సినిమాలు పాన్‌ఇండియా రిలీజ్ అవుతుంటాయి కదా.. రావణాసుర ఎందుకు చేయలేదు?**
ఇక్కడ విడుదలైన తర్వాత ఇదే సబ్జెక్టుతో పాన్‌ఇండియా ప్లాన్ చేయాలనే ఆలోచన ఉంది.

**మీరు సుధీర్ వర్మగారు చేసిన కేశవ ఓకే అన్పించింది.. మరి రావణాసుర ఎలా ఉంటుంది?**
నిర్మాతగా నాకు కేశవ కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యింది.. అయితే బ్లాక్‌బస్టర్ మిస్ అయ్యింది. రావణాసురతో బ్లాక్‌బస్టర్ వంద శాతం కొడతాం.

**రావణాసురకు సీక్వెల్ ఉంటుందా?**
ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తే సీక్వెల్ చేస్తాం. రావణాసుర కథకి ఆ అవకాశం ఉంది.

**'ప్రేమవిమానం' ఎంతవరకు వచ్చింది?**
పూర్తయింది.. నెక్స్ట్‌మంత్ విడుదల చేస్తున్నాం.

**డెవిల్ ఎపుడు?**
క్లైమాక్స్ నడుస్తుంది.. రెండు మూడు నెలల్లో విడుదల చేస్తాం.. డెవిల్ 2కూడ ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
2024లో దాదాపు ఏడు సినిమాలు లాంచ్ చేస్తాం.

# హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జోడీగా నటించిన సినిమా ఆదిపురుష్... ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందించారు. ప్రభాస్ రాముడిగా కన్పించనున్నారు.. ఈచిత్రం లో హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే నటించారు.. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవదత్త హనుమాన్ గెటప్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేశారు. దీంతోపాటు రిలీజ్ చేసిన ఓ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్



అద్భుతంగా ఉన్నా యి.. ఈ పాటన చూస్తే బ్యాగ్రౌండ్‌న అదిరి పోతుందని ముందు అన్పి స్తోంది. హనుమంతుడు అంటే బలం, విధే యత మూర్తీభరించిన యోధుడు.. ఆ విషయమై హైలెట్ అయ్యేలా అదిపురుష్ మేకర్స్ శ్రీ భజరంగ భళీ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. త్వరలో ప్రమోషన్స్‌ను మరింత వేగంగా స్టార్ట్ చేయనున్నారు. ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 9న కీరవాణి, చంద్రబోస్‌లకు సత్కారం

ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు ఆస్కార్ అందుకున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీతరచయిత చంద్రబోస్‌లను ఈనెల 9న హైదరాబాద్ శిల్పకళావేదికలో సన్మానం జరుగుతుందని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలిపింది.. కార్యక్రమంలో సినీ పరిశ్రమకు సంబధించిన నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మేరకు గౌరవ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.

# నేషనల్ థ్రిల్లర్ మూవీ 'స్పై'

కార్తికేయ2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నిఖిల్ తన తర్వాతి పాన్‌ఇండియన్ మూవీ 'స్పై'తో రాబోతున్నారు.. పాపులర్ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటుర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీఎత్తున నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ రైట్స్‌ను అమెజాన్, స్టార్ నెట్‌వర్క్ కలిసి సొంతం చేసుకున్నాయి.. ఈచిత్రంలో నిఖిల్ సరసన ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఆర్యన్ రాజేష్ కంబ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.



